విషయంలోనైనా సమత్వం లోపించినట్లయితే, అతడు ఎంత ఉన్నత స్థితిలను పొందినప్పటికి, ఆధ్యాత్మిక రంగంలో కనీసం అడుగు మోపినవానిగ కూడ పరిగణించనక్కర లేదు. నిజానికి సమత్వమనగా మనలోని అస్థిమిత ప్రవృత్తులు చాలవరకు సద్దుమణిగి వుండటమే. ఇంకా ఏదైనా మిగిలి వుంటే అది మనం విహరిస్తున్న మండలం యొక్క స్థితికి సంబంధించి ఉంటుంది.

అన్ని మండలాల్లోను, కొన్ని గ్రంథులు వున్నాయి. సృష్టి కొరకు మూలము నుండి క్రిందికి ప్రకృతిశక్తి ధార ప్రవహించినప్పుడు కలిగిన కుదుపులు గ్రంథులను ఏర్పరచాయి. అవి శక్తి కేంద్రాలయినాయి. ఈ ప్రవాహ ధారలగుండా మనం ఈదుకుంటూ పోవునప్పుడు ధ్యానశక్తి వలన ఈ గ్రంథులు వికసించి మన పురోగమనాన్ని మరింత సులభం సుగమం చేస్తాయి. ఇంకాపైకి వెళ్లినట్లయితే గ్రంథుల ప్రభావం తగ్గి, ఎంతో స్వచ్ఛంగ వున్న మండలాన్ని మనం ప్రవేశిస్తాం. ఈ విధంగా మనం దశల వారిగ పయనిస్తూ, మాయ దాదాపు పూర్తిగా నశించినట్టి స్థితిని చేరుకుంటాము. మహామహా ఋషులు కూడా సాధారణంగా యింతవరకే వెళ్లగలిగారు. కాని ఇంకా ఎంతో

మిగిలి వుంది. ఆధ్యాత్మికదృష్టితో పరిశీలిస్తే, మనం దాటినది కేవలం అయిదవ వృత్తమేనని ('సత్యోదయము' యందలి 23 వృత్తములుగల పటము), ఇంకా దాటవలసినవి పదకొండు వృత్తాలున్నాయని మాత్రం చెప్పగలను. మనం యీ పదహారింటిని దాటినప్పుడు, నేను "రాజయోగ ప్రభావం" లో చెప్పిన కేంద్ర మండలంలో ప్రవేశిస్తాము. ఇంతకు పూర్వము నశీరీరులైన ఆత్మలకు దీనిలోకి ప్రవేశం దుస్సాధ్యంగ వుండేది. కాని నా గురువర్యుల అద్భుత పరిశోధనా ఫలితంగా ఆ స్థితిని యిప్పుడు భౌతిక శరీరంతోనే పొందడం సాధ్యమవుతుంది. ప్రజలు దీనిని నమ్మకపోవచ్చు. కాని ఒక వ్యక్తి దాని కోసం పరిశ్రమించినప్పుడు గాని, లేక అతనికి, తన ప్రాణశక్తి ప్రసారంచే, ఆ స్థితి సందర్శనాన్ని కనీసం ఒక్క క్షణమైన కలిగించగల సమర్థ గురువు లభించినప్పుడు గాని, ఈ స్థితిని ప్రత్యక్షంగా అనుభూతి చెందవచ్చని నేను చెబుతాను.

భక్తిని గురించి చెప్పాలంటే, నా అంతర పరిశీలన వెళ్ళగలిగినంత వరకు, జనులు సామాన్యంగా దేన్ని భక్తి అని భావిస్తారో అది వాస్తవానికి పొగడ్త మాత్రమేనని నేను

నిర్భయంగా చెప్పగలను. నిజమైన భక్తి, పొగడ్త కంటే ఎంతో భిన్నమైంది. అది దైవంతో వుండే సరళమైన, శక్తివంతమైన తిరుగులేని అనుబంధం. ప్రేమయొక్క బాధలు కూడ అనుభవించేవారు కూడ కొందరున్నారు. నా అభిప్రాయంలో అవి వ్రణంయొక్క పోటువంటి బాధలని వివరించడం మరింత సమంజసంగా వుంటుంది. అయితే అవి సాధారణమైన పొగడ్త స్థాయి కంటె కొంచెం ఉన్నతమైనవి కావచ్చు. దానిలో దైవ స్మరణ లేదు. కావున నేను దాన్ని వ్రణ బాధ అని అంటాను. అంటే మన భక్తి లేక దైవంతో మనకు గల అనురాగ బంధం ఉండవలసినట్లు లేదని దాని అర్థం. అది ఆశించిన స్థాయి కంటె తక్కువగ వుంటుంది. అటువంటి బాధకు గల ఏకైక చికిత్స విషపదార్థాన్ని తొలగించగల శస్త్ర చికిత్స మాత్రమే. దాన్ని ఉపేక్షిస్తే కాలక్రమంలో అది చికిత్సకు సాధ్యపడని దీర్ఘ కాలపు వ్రణంగా ఎదగవచ్చు. దుష్టసాంగత్యము, పరిసరాల ప్రభావంచే మన శరీరంలో పేరుకుపోయిన దైవ వ్యతిరేకము, ఆధ్యాత్మిక విరుద్ధము అయిన పదార్థామే ఈ విష పదార్థం. పూజ లేక ధ్యానానికి మనం అనుసరించే పద్ధతులు మన హృదయాలలో నిజమైన ప్రేమను

ప్రదర్శించేవిగా వుండాలనే నిర్ణయానికి అది మనల్ని తీసుకు వస్తుంది.

దైవప్రేమను పెంపొందించుకోడానికి అనేక మార్గాలున్నాయి. అందుకు పితృభావం, మాతృభావం, మిత్రభావం, గురుభావం వంటి అనేక భావాలను అనుసరించాలి. కాని నా అభిప్రాయంలో దైవాన్ని ప్రేయసిగ భావించడం మరింత శ్రేష్ఠము, అనుకూలము అయిన పద్ధతి. మనలను ప్రేమికునిగాను, దైవాన్ని ప్రేయసిగాను భావించి, అదే భావంతో పురోగమించినట్లయితే, మార్గం మరింత సులభం అవుతుంది. దీనివలన కలిగే ఫలితం ఏమిటంటే కొంత కాలానికి దైవమే ప్రేమికుడుగాను మనము ప్రేయసిగాను అవుతాం. నిజానికి ఇదే ధ్యానంలో నాలుగవ దశ. కాని యీ దశలో మనం గమ్యాన్ని సాధించామనుకుంటే, అది పెద్దపొరపాటవుతుంది. ముందర యింకా ఎంతో వుంది. కాని అది మాటలకు అతీతం కావున, ప్రత్యక్షానుభవానికి మాత్రమే సంబంధించిన విషయం. మరింత ఆధ్యాత్మిక

ప్రగతి కోసం అత్యంత ఉపయోగకరమైన విషయాలను నొక్కి చెప్పడానికే నేనిదంతా చెప్పాను.

కాని దురదృష్టవశాత్తు అంతిమ సిద్ధి యొక్క ప్రమాణం అదే కాదు, పరిపూర్ణత్వపు ప్రమాణం కూడ ఎంతో దిగజారి, భక్తి చాల చవకబారు విషయంగా పరిణమించింది. అవి వాటి నిజమైన విలువను పూర్తిగ పోగొట్టుకొన్నాయి. కళ్లను వింతగ కదలించడం కూడ భక్తిగా పరిగణింపబడుతోంది. దాని ప్రభావం వలన కలిగే అనుభవం ఒక ఉన్నత సిద్ధిగా భావింపబడుతోంది. ఈనాడు ఒకడు గురువుగ అగుటకు యిది చాలని నేనర్థం చేసుకున్నాను. కాల పరిస్థితులు మరింత హీనమై, మనల్ని ఆ విధంగా మరింత హీనం కావించాయి. క్షీణ దశ ప్రారంభమై ప్రజల మనస్సులను సరైన మార్గం నుండి పెడత్రోవ పట్టిస్తోంది. వారు దానివలన సంపూర్ణంగ కళంకితులైనప్పుడు, అధఃపతన స్థితిలో వారు తప్పును ఒప్పుగ స్వీకరించి, అదే జీవిత సమస్యలకు సరైన పరిష్కారమని తలచి దానితోనే ముందుకు వెళ్ళారు. వారు దాన్నే బోధించారు. దాన్ని ప్రకాశవంతమైన రంగుల్లో చిత్రీకరించి, ప్రజలకు అందించి తమను స్వీకరించి,

అనుసరించమని ప్రేరేపిస్తారు. వారెవ్వరిలోను కాంతికిరణం అనేది కనబడలేదు. విచక్షణా జ్ఞానం దాదాపు పూర్తిగా కోల్పోయేటంత మేరకు నైతిక భావం దిగజారిపోయింది. ద్వేషం ప్రబలి ఆ కారణంగా తీవ్ర కలహాలను తెచ్చుకోవడం లేక విధ్వంసక సంఘటనలలో పాల్గొనడం అనేది ఒక పవిత్ర కార్యంగా భావించబడుతోంది. ప్రతిచోట దీని దృష్టాంతాలు విస్తారంగా కనబడుతున్నాయి. కొందరు ఇష్టదైవం ఉండాలనే భావాన్ని ప్రతిపాదిస్తారు. ఇతరులు రూపంలేని దైవాన్ని, ఇంకా మరి కొందరు సుగుణ, నిర్గుణ దైవ భావాలను ప్రతిపాదిస్తారు. విరోధానికి దారితీసే తీవ్ర వాదోపవాదాలు ప్రబలినాయి. అవి పరస్పర ద్వేష భావాలను కలిగించి వివాద కారణాలవుతున్నాయి. సగుణ నిర్గుణభావాలను సమర్థించేవారు, తామొకరితో నొకరు పోటీపడుతున్నప్పటికీ, నా అభిప్రాయంలో, సమానంగానే పొరపాటు చేస్తున్నారు. అందువలన వారిలో ఏ ఒక్కరూ లక్ష్యాన్ని పొందలేకున్నారు. వాస్తవానికి ఇవి రెండూ శాశ్వత సత్యప్రాప్తి అను ఒకే లక్ష్యానికి రెండు మార్గాలు. ఈ రెండింటికి మధ్యన ఉన్న తేడా ఏమిటన, సగుణ మార్గాన్ని

అనుసరిస్తూ దానికే కట్టుబడి ఉండే వారికి అనంతం అనేది శాశ్వతంగా వారి దృష్టికి అందకుండ ఉండిపోతుంది. అనగా వారు గాలిలోని నీటి ఆవిరులను గట్టి మంచుగడ్డగా ఘనీభవింప చేసారని దానర్థం. ఈ మంచుగడ్డ సముద్రంలోనికి జారిపడినప్పుడు ఓడలు దాన్ని ఢీకొని మునిగిపోవచ్చు. నిర్గుణ తత్వాన్ని ప్రబోధించే వ్యక్తి అదే సర్వ సమగ్రమని భావించి దానికే శాశ్వతంగా అంటి పెట్టుకొని ఉంటే అతడి గతి కూడా అంతే. బహుశా తేడా అంటూ ఉంటే అది అతడు ఢీకొనే మంచుగడ్డ మరి కొంత దూరంలో ఉండవచ్చు. నిజంగా చెప్పాలంటే దైవం సగుణుడు కాదు, నిర్గుణుడు కాదు, రెండింటికీ అతీతుడు. ఆయన అయనగానే ఉంటాడు. ఈ రహస్య మర్మాన్ని పరిష్కరించడానికి ఏం చేయాలి? దానికి ఏకైక పరిష్కారం ఆ పరబ్రహ్మము పైనే, అది సుగుణం కాని, నిర్గుణం కాని, యీ రెండింటిలో ఏదీ కాకున్నా కాని, మన దృష్టిని స్థిరపరచి దానియందు ప్రేమను పెంపొందించుకోవడమే.

ఇప్పుడు మిగిలి ఉన్న సమస్య సాక్షాత్కార స్థితి మాత్రమే. సాధారణంగా ప్రజలు దాన్ని శంఖ, చక్ర, గద, పద్మములను నాలుగు చేతుల్లోనూ ధరించిన విష్ణుమూర్తి

భౌతిక రూపాన్ని మానసికంగా దర్శించచడమేనని భావిస్తారు. కాని నా అభిప్రాయంలో అటువంటి దర్శనం ఆరాధకుడి స్థూలతర మానసిక స్థితి ఫలితమే. అందుకు కారణం అదే రూపాన్ని తీసుకొని ధ్యానించడం వలన అతడి సూక్ష్మతరమైన ఆత్మే ఆ రూపంలో అతడికి కనపడుతుంది. రాజయోగంలో సాధనా ఫలితంగా వృద్ధి చెందే మానసిక స్థితి చాలా భిన్నమైనట్టిది. ఆ స్థితిలో అతడు సర్వత్రా సర్వ విషయాలలోను దివ్య శక్తి ఉనికిని అనుభూతి చెందుతాడు. నిజమైన దర్శన స్థితి (లేక దివ్యదృష్టి) అంటే వాస్తవానికి అదే. ప్రజలు దీనిని విలోకించి, తమకు తామే దాని అనుభూతిని పొందాలి.

ఈ దర్శన స్థితిని పొందడం అంటే పరిపూర్ణత్వము కాదు. అది దైవం వైపుకు వేసిన మొదటి అడుగు మాత్రమే. మనం యింకా ఎంత దూరం వెళ్లవలసి ఉన్నదీ, యింకా ఎన్ని స్థితులను దాటవలసి వున్నది కచ్చితంగ నిర్ణయించలేము. మన అంతిమ లక్ష్యం 'భూమ' లేక పరతత్వములో లయం కావడం అయినప్పుడు దర్శన స్థితిని ఏవిధంగాను పరమావధిగా తీసికోలేము. ఒక విధంగా మనము ప్రవేశించిన స్థితి ఫలితాలను అనుభవిస్తూ,

యిప్పటికి యింకా ఒక వినోదస్థితిలోనే ఉన్నాము. ఇది ఒక బిడ్డ తన కొత్త బొమ్మలతో వినోదిస్తున్నట్లు ఉంటుంది. నీ హృదయనేత్రంతో దీనిని చూస్తే ఇందులోని యదార్థాన్ని తేలికగా గ్రహించవచ్చు. దీన్ని నేను 'వినోదం' అంటాను. దానికి కారణం అభ్యాసి దాని నుండి కొంచెం సేపైనా దూరమైతే దుఃఖం చెందుతాడు. మనలో అనేక మంది ఆరాధనా పరంగా చేసే దాని వెనుక ఒక భావం ఉంది. దాని ఫలితంగా అది ఒక విధమైన వినోదమే తప్ప వేరు కాదు. వినోద కారకాలు వివిధ రకాలైనవి ఉన్నాయి. శిశువుకు బొమ్మలు, పండితునకు గ్రంథ పఠనం, ఆరాధకునికి సాధనాభ్యాసాలు, భక్తునికి భావోద్రేక పూరిత ప్రేమ, ఆత్మప్రాప్తి పొందినవానికి శాశ్వత సత్యప్రాప్తి, లయావస్థ; పరిపూర్ణత్వం పొందినవానికి అతడి అజ్ఞాన స్థితి. కాని యింతవరకు యివన్నీ వినోదం కొరకు ఉద్దేశించిన వినోదాలు మాత్రమే. నిజమైన సత్‌తత్వం మనం యీ దశలన్నింటిని దాటినప్పుడు యింకా ముందు ఉంటుంది. ప్రజలు యీ వినోదాలనే సత్‌తత్వమని భావించి వాటిలోనే చిక్కుపడి ఉండి తమ అన్వేషణను అంతటితోనే అంతమొందించుకోవడం శోచనీయము.

**పసుపు కొమ్ము లభించిన వాడు తానొక వ్యాపారినని భావించాడట.**

సత్‌తత్వం అనేది ఎటువంటిదై ఉంటుందో మాటలలో వివరించడం ఎంతో కష్టం. అర్థం చేసికొనడానికి దానిని ఆధ్యాత్మిక దశలన్నింటి యొక్క అంతిమ స్థితిగ చెప్పవచ్చు. ఆ పైన అది కూడ అదృశ్యమై దాని స్మృతి కూడ వెనుకకు వెళ్లిపోతుంది. అప్పుడు మనము ఒక సమతల ప్రదేశాన్ని చేరుతాము. అక్కడ మన యీదులాట అనంతంగా సాగిపోతుంది. ఆ అనంత ప్రదేశం యొక్క అనుభవాన్ని పొందడానికి ఉత్సాహం చూపే వ్యక్తికి, అతడు తన భావ ముద్రలన్నింటిని పక్కకు నెట్టిన తరువాతనే అందులోకి ప్రవేశించాలని నేను చెబుతాను.

నేను పైన చెప్పినదంతా కేవలం స్వీయ ప్రయత్నంతోనే సాధించడం చాల కష్టం. దానికి కారణం మనం పైపైకి వెడుతున్నప్పుడు ప్రకృతి శక్తి సూక్ష్మాతిసూక్ష్మంగా అవుతుంది. శక్తి ఎంత ఎక్కువగా సూక్ష్మమైతే, అది అంత బలీయమవుతుంది. ఈ దశలో తన స్వీయ శక్తిచే అభ్యాసిని పైకి నెట్టగల సమర్థుడైన గురువు యొక్క సహాయ సహకారాలు అత్యంతావశ్యకం. కాని నా దృష్టిలో గురుశక్తితో

పైకి నెట్టబడినప్పటికి, ఆ గురువు తన శక్తిని ప్రయోగించి అతడక్కడ నిలబడునట్లు చేయక పోయినట్లయితే మరల క్రిందికి జారిపోయే ప్రమాదం యింకా ఆవిధంగానే ఉంటుంది. నా సహచరులలో ఒకరిని బ్రహ్మాండమండలం యొక్క నాల్గవ దశకు అతీతంగా పైకి తీసికొనిపోయి, స్వయంగా నేనే ఆ స్థితి యందు ప్రవేశించి, విషయాలను ఒకసారి ప్రత్యక్ష పరిశీలన చేశాను. స్వప్రయత్నంతో ఆ తరువాత దశను చేరుకోడానికి ఒక వేయి సంవత్సరాల కాలం పడుతుందని యింకా పైకి వెళ్ళడానికి అయిదు వేల సంవత్సరాలు పట్టునని తెలుసుకొన్నాను. ఆధ్యాత్మిక దశలు లెక్కలేనన్ని ఉంటాయి. అందువలన వాటిలో ప్రయాణించుటకు పట్టేకాలాన్ని లెక్కకట్టడానికి వీలుకాదు. కేవలం ప్రాణాహుతి శక్తి మాత్రమే యీ కాలవ్యవధిని తగ్గించి వేల సంవత్సరాలు పట్టే గమనాన్ని ఒక జీవిత కాలంలోనే పూర్తి చేయడానికి వీలు కలిగిస్తుంది. కాని అంతిమ విజయం నిశ్చయంగా సిద్ధించాలంటే అంతిమ లక్ష్యంకూడా సదా దృష్టియందు ఉండాలి.

అంతిమ లక్ష్యం దృష్టియందు లేకుండా మన సాధనను కొనసాగిస్తూపోతే, మన స్థితి, గమ్యములేని ప్రయాణీకుని

వలె ఉంటుంది. గమ్యాన్ని సదా దృష్టిలో ఉంచుకున్నప్పుడు మాత్రమే ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొనడం సాధ్యమవుతుంది.

మార్గములో మనల్ని స్థిరంగా ఉంచేది ఏది? మనల్ని ముందుకు నెట్టుతూ, సహాయాన్ని అందిస్తూ చివరి వరకూ నడిపించే ఆ శక్తి ఏది? అది మన మనస్సు మాత్రమే. దానినే మనం దుష్టమైనదని, నీచమైనదని తరచు భావిస్తాము. వాస్తవానికి మనమే దానిని అతిగ కార్యకలాపాలలో పాల్గొనేటట్టుచేసి, అస్థిరమైన దానినిగాను, చంచలమైనదిగాను తయారు చేసి దాని అలవాట్లను పాడుచేసినాము. లేనట్లయితే అది దైవాదేశాలను, మహోన్నతస్థాయి సూక్ష్మానుభవాలన్నింటిని మనకు అందజేసే అత్యుత్తమమైన, అత్యంత ప్రయోజనకరమైన ఏకైక సాధనం. దాని పతన స్థితిలో అది మనల్ని నిస్సందేహంగా చిత్తభ్రమలకు దారితీస్తుంది. వాటిని మనం తరచుగా పురోగమన దశలని అపార్థం చేసికొంటాము. అటువంటి దుస్థితికి గురైన వ్యక్తులను నేనెరుగుదును. అది కూడ ఆధ్యాత్మికతలో ఎంతోకొంత అభిరుచికల వ్యక్తి అయితే

దాని విషప్రభావ పరిమితిని లెక్క కట్టలేము. అతడు వాటిని మహాత్ములతోను, దేవుళ్లతోను గల సంసర్గముగ వివరిస్తూ దివ్యాదేశాలను పొందుతున్నట్లు చెప్పుకుంటాడు. కాని మనస్సును పరిశుద్ధమైన స్థితికి తెచ్చినట్లయితే, అది ఎన్నడూ యీ విధంగా తప్పుదారి పట్టించదు.

మానవ మనస్సు యొక్క మూలాన్ని గురించిన నా స్వీయ పరిశోధనను మీకు చెప్పెదను. సృష్టి సమయము ఆసన్నమైనప్పుడు కేంద్రానికి దిగువ ప్రదేశంలో ఒక క్షోభ ఏర్పడింది. అదే సృష్టికి ఆధారమయింది. అది మొదటిలో పరిపూర్ణస్థితిలో ఉండి, అది దైవానికి మిక్కిలి దగ్గరగా ఉన్న స్థితి. ఇదే మానవునిలో మనస్సుగ కనబడింది. దీనికి ఆవల దైవమే ఉన్నాడు. దీనినే నేను “రాజయోగప్రభావం"లో కేంద్రమని అన్నాను. ఇప్పుడు మనస్సు దాని ప్రస్తుత స్థితిలో ఎంతవరకు భ్రష్టుపట్టిందో మీరు ఊహించండి. అది తిరిగి పరిశుద్ధము కావింపబడి అసలు స్థితికి తీసికొని రాబడినప్పుడు అది ఏది సరైనదో దానినే బహిర్గతం చేస్తుంది. ప్రాణాహుతిద్వారా మనస్సును ఒక్కసారిగ దాని మూల స్థితికి తీసుకొని రావచ్చును. అందుకు అటువంటి

మహాప్రజ్ఞుడైన గురువు అదృష్టవశమున మనకు లభించడం మాత్రమే కాదు, అభ్యాసి కూడ ప్రాణాహుతి యొక్క తీవ్ర శక్తిని తట్టుకోగలిగిన వాడై ఉండాలి.

నేను కేవలం కొన్ని ముఖ్యాంశాలను మాత్రమే ప్రస్తావించాను. ప్రతిచోట ప్రాణాహుతి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాను. అందుకు కారణం దీనికన్న మేలైన మరింత ప్రతిభావంతమైన ప్రగతి కారక విధానాన్ని నేనింతవరకు చూసి వుండలేదు. గురువుయొక్క మహోన్నత శక్తి మన స్వప్రయత్నంతో కలిసి పురోగమన శక్తిని ద్విగుణీకృతం చేస్తుంది. ఇంతేగాక యీ విధంగా తన స్వప్రయత్నం యొక్క ఎరుక అణగివుండి స్థూల యాంత్రిక విధానాలను ఆచరించేవారిలో కలిగే అహంకార భావాన్ని ఎన్నటికి వృద్ధి చెందకుండ ఉంచుతుంది. ""రాజయోగ ప్రభావం"లో నేను సూచించినట్లుగా, ఇప్పుడు కాలం మారిపోతోంది. అందువలన మన పూజ్య గురువర్యులు మహాత్మ శ్రీ రామచంద్రజీ ప్రవేశ పెట్టిన విధానాలే ప్రపంచమంతటా ఆచరణలో ఉంటాయి.

దైవజ్ఞానం ఒక విజ్ఞాన శాస్త్రము. మూల భాండాగారంనుండి (గ్రంథుల రూపంలో) ప్రవహించు

ప్రకృతి శక్తికి సృష్టి, విలయాలు రెండింటిని చేయగల సామర్థ్యము కలదు. భారతదేశ ఋషులు సృజన శక్తిని ఎల్లప్పుడు మానవజాతి పునరుద్ధరణకు వినియోగించారు. విధ్వంసక శక్తికూడ విస్తారంగ ఉంది. అణుబాంబు సైతం దీనికి సమానం కాదు. ప్రస్తుతం యీ శక్తి కూడ యిప్పుడున్న దానికి బదులుగా ఒక కొత్త ప్రపంచాన్ని నిర్మించడానికి వినియోగించబడుతోంది. ఆధ్యాత్మిక పునరుజ్జీవనం యిప్పటికే ఆరంభమైంది. మరియు భారతదేశం మళ్ళీ ప్రపంచానికి నాయకత్వం వహిస్తుంది. దానికి ఎంతకాలం పడుతుందన్న విషయం ముఖ్యం కాదు. ఆధ్యాత్మికతను ఆధారంగా లేకుండా భూమిపైన ఏ దేశము మనజాలదని త్వరలోనే ప్రపంచం గ్రహిస్తుంది. రాజకీయ చతురత, కపటోపాయాల యుగం యిప్పుడు అతి వేగంగా గడచి పోతోంది. ఈ శతాబ్దాంతంలోగా గుర్తింపదగిన మార్పులు తప్పక రానున్నాయి. ఏది జరుగవలసిందని విధి నిర్ణయించిందో దానిని ఆనందంగా ఆహ్వానించుటకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలి. అందరు ఆధ్యాత్మిక మార్గానికి రావలసివుంది. దానివలన మాత్రమే వారికి శ్రేయస్సు

నిశ్చయంగా కలుగుతుంది. నాకీ విషయంలో సేవ చేయడానికి ప్రజలు అవకాశం కలిగించడంలేదు. అయినప్పటికి వారికి కూడా తెలియకుండానే నేను వారికి ఎల్లప్పుడూ కొంతవరకు సేవ చేస్తూనే ఉన్నాను.

నేను పైన చెప్పినదంతా నా గురువర్యులు యావత్ప్రపంచానికి యిచ్చిన సందేశం.

**“నేత్రాకారంగల నర్గీస్ పుష్పం తనకు చూపులేదని వేల సంవత్సరాలుగా విలపిస్తోంది.**

**ఉద్యానవనంలో నిజమైన నేత్రాలు కలది జన్మించేది చాల అరుదు.”**

* * *

# 7. ఆధ్యాత్మిక పరిమళము

- **శ్రీ కే.సి.నారాయణ**

మాఘ మాసం వచ్చిందంటే చాలు మనకు మన ఆది గురువు పూజ్య లాలాజీ గారు జ్ఞప్తికి వస్తారు. మహాను భావులు వారి అవసరము మానవాళికి ఎంతో వుంటేకాని ఊరకే రారు. వారు రావడము పోవడమూ కూడా చాలా సహజముగా మెరుపులా జరిగిపోతుంది. ఆ మెరుపు 133 సంవత్సరములకు ముందు వెలిగినా అలల వలె దానివెంటవచ్చే ధ్వని నానాటికీ ఎక్కువయి మానవ శ్రేయస్సును కాంక్షిస్తున్నది. అప్పుడు మెరిసి విరిసిన వెలుగు వినూత్న ఆధ్యాత్మిక శకమారంభానికి నాంది. మెరుపులోని వెలుగును పట్టి ఇతరులకు పంచడమనేది ఆషామాషీ కాదు. మన గురువు పూజ్య బాబూజీ గారు ప్రేమ, కరుణ, దయ, క్షమ వంటి దైవీకమైన గుణముల సమ్మిళితాకారము కాబట్టి వారు గురువుగారందించిన సరళీకృత రాజయోగాన్ని, శతసహస్రశిరములుగల ఫణిరాజు సమానమైన మన కోరికలకడ్డువేయ సామర్థ్యము గల ప్రాణాహుతిని మనకు ప్రసాదించి, ‘A’ బిందువు, ‘B’ బిందువుల వద్ద చేసే ధ్యాన పద్ధతిని విశదీకరించినారు. వెనుకెవ్వడో వాని గురువువద్ద కెళ్ళి ఆతనిపట్ల తనకున్న

ప్రేమ గొప్పతనాన్ని ప్రస్తావించాడట. దానికి ఆ గురువు "ఆలాగా, ఆ ప్రేమను నీ వద్దే వుంచుకో, మనిద్దరికీ కావలసిన ఆత్మసంయమము నాకుంది" అన్నాడట. మనకూ గురువు గారి ఎడల ప్రేమ, భక్తి వుందంటే మనందరము ఆకోవకు చెందిన శిష్యులమా యనిపిస్తుంది. ఒక సారి గురువింట పింగాణి కప్పులో కాఫీ తాగుతుంటే అది కాస్తా విరిగిందట. దానిలో తన తప్పేదీ లేదన్నట్లు ఈ పింగాణి కప్పులను ఇంత నాజూగ్గా ఎందుకు చేస్తారో యని వాపోయాడట. దానికతని గురువుగారు కప్పు బాగానే చేస్తారు కాని మనమే దానికనుగుణముగా నడచుకోలేదని యన్నాడట. ఎంత చిన్న కష్టమయినా ఓర్చుకోక భగవంతుని గాని, మన కర్మను గాని దానికి కారణంగా భావించడము సరిగాదు. పూజ్య లాలాజీ గారు జన్మతః ధనికుడే అయినా తనకు కలిగిన దారిద్ర్యమును సంయమనంపాటించి జీవించి మనమెట్లు మెలగాలో తెలియచెప్పారు. మనచుట్టూయున్న పరిస్థితిని మార్చ ప్రయత్నించడము ఆధ్యాత్మిక వివేకముకాదు. ఉన్న పరిస్థితులకనుగుణంగా మనను మనము మలచుకోవాలి. అంతమాత్రం చేత ప్రయత్నలోపముండవచ్చని కాదు కాని మనకు కర్మ ఫలాపేక్షయుండరాదు. అవసరమైతే ఎంతైనా

యివ్వబడుతుంది. ఆడంబరాలకు అవకాశం కోరడం ఎదుగని మనస్సు లక్షణం. ప్రాణాహుతి ఆధారిత యోగ మార్గంలో ప్రగతి త్వరితము పరిమితము కారాదు. ప్రతి ఒక్కరూ యీ పద్ధతిని పలువురకు తెలియపరచడము తమ బాధ్యతగా గుర్తించి మనము ప్రవర్తిస్తున్నాము. ఈ స్పృహ యింకా పెరగాలి, అదే మనశ్వాసగా మనగలగడం గురుదేవుల అనుగ్రహం వల్ల సులభంగానే అలవడుతుంది. మనలోని పూజ్య బాబూజీగారి అరుణ కిరణాలు అందరినీ ఆకర్షిస్తుంది, అలరిస్తుంది, ఆదరిస్తుంది. ఆధ్యాత్మిక పరిమళం విశ్వమంతా వెదజల్లబడుతుందనేది తథ్యం. అట్టి భవిష్యత్తు కలుగజేయటంలో మనవంతు శ్రమతో మనము పాల్గొనగలగడము మనకు లభించిన గురుకృపావిశేషం. శుభం.

(బసంత్ సంచిక 2006 : 13-1)

వాస్తవానికి మనమందరం గురువర్యుల వాకిలి వద్ద చేత భిక్షాటన పాత్రను కలిగి ఉన్న భిక్షకుల వంటి వారము. గురువర్యులు దానిని సత్వరమే నింపుతారు. కాని ఆ పాత్ర యిదివరకే ఆధ్యాత్మికతచే కాకుండ యితర విషయాలచే నింపబడి ఉంటే ఆయననుండి దేనినీ పొందడమనే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎందువలనంటే దానిలోకి పోసినది ఏదైనా సరే వెంటనే బయటకు పొరలిపోతుంది. అందువలన గురువర్యుల కృపచే నింపబడడానికి వీలుగా యివన్నీ లేకుండ మనల్ని ఖాళీగా ఉంచుకోవడమే మన కర్తవ్యం.

**- పూజ్య బాబూజీ మహరాజ్**

# 8.శరణాగతి

**- శ్రీ కే.సి.నారాయణ**

సాధనకు కావలసిన ఎన్నో విషయములను ప్రేమతో మరియు వాత్సల్యముతో వివరిస్తూ ప్రాణాహుతిని మరియు పూజ్య బాబూజీ మహారాజ్‌ను కానుకగా దయతో

మనకొసంగిన పూజ్య లాలాజీ మహారాజ్ యొక్క ఈ అత్యంత శుభప్రదమైన 125వ జన్మదినమున నేను మాట్లాడు కొన్ని విషయములను మీరు దయచేసి జాగ్రత్తగా అర్థము చేసుకొనగలరు. సంపూర్ణముగా శూన్యము అగు విధముగ పూజ్య లాలాజీ మహారాజ్ సాధన చేసిరి. కాని ఆయనకు ఎల్లవేళలా మానవాళికి ఏ విధముగా అత్యుత్తమ సేవ చేయవలెననెడి ఆశయముండెడిది. ఆయన జనన కాలములో అధికారులపై తిరుగుబాటు ఉండెడిది. మరియు రాజకీయముగా తిరుగుబాటు, స్వాతంత్ర్య పోరాటము ఉండినవి. వ్యక్తిగతముగా అక్బర్ పాదుషా తమవారికిచ్చిన 550 గ్రామములు పోగొట్టుకొని ఆయన పరిస్థితి చిందరవందరగా మారినది. అతను ఇంచుమించు దివాలా తీసెను మరియు అతనికున్న కొద్దిపాటి ఆస్తిని కూడ వేరొక నవాబు కోర్టుకు వెళ్లుట ద్వారా పోగొట్టుకొనెను. ఒక గొప్ప కుటుంబమునకు చెందిన ఆయన ఇదంతయూ అనుభవించవలసి వచ్చినది. కాని అది ఆయన ఆధ్యాత్మిక సాధనను మరియు అతి స్వల్ప అవసరములతో డాంబికము లేకుండ నిరాడంబర జీవితముతో తనను తాను మలచుకొని దైవమునకు అత్యంత ప్రీతిపాత్రుడగు లక్ష్యమును ఆటంకపరచలేదు. అటువంటి పరిస్థితులలో

సాధారణముగా మనలో చాలామంది ప్రవర్తించు విధముగా తనకు ఏర్పడిన దుస్థితికి ఇతరులను నిందించకుండ బదులుగా కానుకనొసంగిరి. ఈ కోణములో దీనిని గమనించుము మరియు మరిన్ని వివరములకు ""Truth Eternal'' లో బాబూజీ వివరణ చూడుము. శ్రీ రామచంద్ర మిషన్‌చే ప్రచురింపబడిన ""Truth Eternal'' అను పుస్తకములో క్లుప్తముగా పూజ్య బాబూజీ మహారాజ్ వ్రాసిన లాలాజీ మహారాజ్ కథ ఉన్నది. మరికొన్ని వివరములు అందులో లభిస్తాయి. అవి మళ్లీ నేను చెప్పుటలేదు. కాని ఒక విషయము చెప్పదలచుకున్నాను. అది ఏమిటనగా తనను ఏ విధముగా మలచు కొన్నాడంటే మరియు తన శిష్యుడిని ఏ విధముగా తయారుచేసినాడంటే ఆయన అతని శిష్యునిలో లయమైనారు. మానవ చరిత్రలో ఇది మొదటిసారిగా జరిగిన అద్వితీయమైన సంఘటన. అనేక నదులు సముద్రములో కలియుట మరియు అనేక బిందువులు నదిలో చేరి తరువాత సముద్రములో చేరుకొనుట ఎల్లప్పుడూ జరుగుతుంది. కాని ఒక సముద్రము బిందువులో చేరుట మునుపెన్నడూ సాధ్యపడలేదు. తనను తాను అర్పించుకొని అంతటి యజ్ఞమును ఆయన

చేసినాడు. ఇదియే ప్రాణాహుతి పునరుద్ధరణకు మూలమైనది. మూలస్థానమునుండి ప్రాణాహుతిని పొందుట అప్పుడే సాధ్యమగును. అందువలన లాలాజీ మహారాజ్‌ను బాబూజీ మహారాజ్‌నుండి వేరుగా భావించినచో మనము ఆధ్యాత్మికముగ పొరపాటు చేసినవారమౌతాము. ఎందుకంటే లాలాజీ మహారాజ్ పూర్తిగ బాబూజీ మహారాజ్‌లో లీనమైనారు.

ఇంకొక విషయానికొస్తే ""బహునాం జన్మనమంతే జ్ఞానవాన్ మం ప్రపద్యతే వాసుదేవ సర్వమిది సమహాత్మ సు దుర్లబాః"యని భగవద్గీత చెప్పును. ఎన్నోవేల జన్మల పిదప మానవులు ముముక్షువుగా అగుటకు ప్రయత్నిస్తారు. ముముక్షువు స్థితిలోకి ఎదుగుటకు ఎన్ని జన్మలు అవసరము? ఎందుకనగా మానవునిగ ఉన్నప్పుడే ముముక్షత్వము సాధ్యమగును. ఈ రోజు మనలో కొంతమంది బహుశ పశువులకంటె కొంచెము మెరుగుగా ఉన్నాము. కాని చాలామంది వాటికన్న హీనముగా ఉన్నారు. జ్ఞానవాన్ అనగా జ్ఞానియైన వ్యక్తి. సత్యము, అహింస, ఆస్తేయ, అపరిగ్రహ మరియు బ్రహ్మచర్యములను పాటించు

వ్యక్తి జ్ఞానవాన్ అగును. ఇంకా అధికమైన దానిని కోరుకొనవలెనని అతనికి తెలియును. అతడు కొన్ని విలువల నాధారముగ చేసికొని జీవించును. మనము చేరుకొనవలసిన గమ్యమొకటుందని ఎరిగినవాడు జ్ఞానవాన్ అగును. జన్మ అనునది యాదృచ్ఛికముగా సంభవించినదని, జీవితములో లక్ష్యములు లేవని మరియు మన ఇంద్రియ ఉద్రేకములను తృప్తిపరచుటకు మన ఇష్టానుసారము ప్రవర్తించవచ్చునని భావించేవారు స్పష్టమైన అవగాహన లేకుండా ఉన్నారు. వారు ఏమాత్రము జ్ఞానులు కారు. అసలు వారు మానవులుగా తయారవ్వలేదు. మానవత కలిగినవాడే జ్ఞాని. జ్ఞాని అయినవాడే మనిషి. అటువంటి పరిస్థితులలో కూడ 'వాసుదేవ సర్వమిది' యని ముముక్షువు తెలుసుకొనవలయును. సర్వము వాసుదేవుడే. ఆయనే సాధనము మరియు లక్ష్యముగా ఉన్నాడు. సర్వమ్ అనగా సాధనము మరియు గమ్యము రెండున్నూ. ఉపాయ మరియు ఉపేయ రెండునూ వాసుదేవుడే. మన సాధనా విధానమున కొస్తే, డా.కె.సి.వరదాచారి గారి సాధనలో

ఆయన పొందిన శ్రీ కృష్ణుని దర్శనము గురించి ఒక ఉత్తరములో తెలుపబడినది. ఆయనకు శ్రీ కృష్ణుని దర్శనము కలిగినది మరియు శ్రీ కృష్ణుణ్ణి ఒక విషయము ప్రశ్నించుటకై ప్రయత్నించి ఆయననుండి వివరణ కోరును. అపుడు ఆయన అదృశ్యమగును. ఆ విధముగా ఎందుకు జరిగినదని బాబూజీ మహారాజ్‌ను కోరడమైనది. ఆ ప్రశ్నకు బదులిచ్చుటకు సిగ్గుపడు తున్నానని ఆయన చెప్పి, అయిననూ అడిగినందుకు జవాబిచ్చెదనని ఇలా పలికెను, ""మా ఇరువురి మధ్య వ్యత్యాసమును చూచుటకు ప్రయత్నించావు". గమనించవలసిన విషయమేమిటంటే వాసుదేవుడు లేక కృష్ణుడే స్వయముగా ఆయనతో ఇలా చెప్పెను, “నా కార్యమునకు నిన్ను మాత్రము ఉపయోగించుకొనెదను”. ఇంతవరకు విశ్వములోయున్న ఋషులందరూ తమను తాము బాబూజీ మహారాజ్‌లో లయము గావించుకొనిరి. లాలాజీ మహారాజ్ సంపూర్ణముగా శూన్యము చెంది బాబూజీ మహారాజ్‌నందు లయమగుటచే ఇది సంభవమైనది. మనకు ఇంకొక 1000 సంవత్సరములు మార్గము చూపుటకు 1945 ముందులేని పురుషోత్తముడు ఎన్నడూ సంభవించని విధముగా ఒక గొప్ప గురువర్యులచే

ఒక గొప్ప శిష్యుడిపట్ల ప్రేమయొక్క విశిష్టమైన వ్యక్తీకరణగా ఉన్నాడు. ఋషులందరూ ఆయనలో లయము చెంది ఆయనద్వారానే జనులకు వారి సహాయము అందుతుందని చెప్పినపుడు జరిగినదేమిటంటే భగవంతుడిని చేరుటకు గల పాత సంబంధములు త్రెంపివేయబడి బాబూజీ మహారాజ్ ఒక్కరే అన్ని మార్గములలోని వారిని స్వీకరించుచున్నారు. ఆయనను బహిరంగంగా సమ్మతించిన మనకు మాత్రమే పరిమితమవ్వక ఏ మార్గములోని ఏ సాధకుడికైన ఆయనే మార్గము, సాధనము మరియు గమ్యముగా ఉన్నారు. ఇది బాగుగ? అర్థము చేసుకొనవలెను. దైవము మరియు మానవాళి మధ్య ఇటువంటి సంబంధము మునుపటి అనేక ఇతర ప్రవక్తలద్వారా ఉండినది. ప్రస్తుతము వారు ప్రాధాన్యము కోల్పోయిరి. ఇది బాబూజీ మహారాజ్ మొదటి సందేశములో స్పష్టముగా చెప్పబడినది.

వాసుదేవుడు మరియు బాబూజీ ఒక్కరే మరియు లాలాజీ మరియు ఆయన ఒక్కరే యగుటవలన వారి మధ్య తేడా చూచుట ఒకింత దైవదూషణ అగును. ఈ ఏకత్వమును అర్థము చేసుకొనవలసినదిగా సాధకులనందరినీ నేను కోరుచున్నాను. లాలాజీ

మహారాజ్‌ను నేరుగా చేరుకొనుటకు ప్రయత్నించకుము. అలా మీరు చేయలేరు. వాసుదేవ సర్వమిదమ్ అని చెప్పబడినది కావున వాసుదేవుడు లేక కృష్ణుడిని నేరుగా పూజించుటకు ప్రయత్నించవద్దు. అది పని చేయదు. ఆ అవకాశము మనకు లేదు ఎందుకనగా బాబూజీలో ఆయన ఐక్యత సంపూర్ణమైనది మరియు మన జీవితములో ప్రతిక్షణము ఆయన ప్రసారమును అనుభవిస్తున్నాము. ఆశయము ఏ స్థాయికి సంబంధించినదైననూ ఆయన మనకు బదులిస్తారు. నేను మీ అందరినీ కేవలము మోక్షము గురించి గాని, సత్‌తత్వప్రాప్తి దిశగా గాని ఆలోచించమని తెలిపిననూ, మీరు వేరేది ఏదైనా కూడ కావాలని కోరినప్పుడు, ఆ దైవము యొక్క సహాయముండును. ఎందుకనగా ఆయన సంసిద్ధముగా మీ ప్రార్థనను స్వీకరించును. ఇది గమనించవలెను. అత్యుత్తమమైన దానిని కోరుకొనుట వివేకమగును. ఒక రాజువద్దకు పోయి కొన్ని రూపాయిలు కోరుకొనుట అతనిని కించపరచినట్లగునని బాబూజీ మహారాజ్ చెప్తారు. ఆ వ్యక్తిస్థాయికి తగినట్లుగా మనము అడగవలెను. భగవంతుడి దగ్గరకు పోయి అల్పమైన విషయములు కోరుకొనుటలో

అర్థములేదు. ఏది అడగవలెనో, ఉత్తమమైన దానిని అడగవలెను. అల్పమైన విషయములు అడగరాదు. ఏదైనా అంతకన్న అల్పమైన దానిని తప్పనిసరియై అడుగవలసివస్తే అతని కర్మననుసరించి సహాయమనునది తప్పనిసరిగా లభించును. ఎందుకనగా మనము పొందు ప్రతి సహాయము ముందుగ భోగమునకు తేబడిన కర్మయే. ఎలాగు అది కొంత కాలము తరువాత వచ్చేది. దానిని ఇప్పుడు పొందుతాము. వరములన్నీ అవియే. మనము చేసిన కర్మకు భిన్నముగా ఎవ్వరూ వరదానము ఇవ్వలేరు. మన కర్మఫలమే ముందుకు తీసుకు రాబడును. ఇది ఇంకొక ఆధ్యాత్మిక సత్యము. ఇది అందరికీ తెలుసును. నిజమైన సాధకుడు ఎప్పుడూ దీనిని తెలుసుకొనును. అది ఎలాగైనా వచ్చేదే, మనకు సహనము లేకపోవుట వలన భగవంతుడు మనలను సంతోషపెట్టుటకు సిద్ధమగును, అప్పుడైనా మనము ఆయనవైపు మరలుతాము అని. కాని మరల మరల ఆ విధముగ కోరుకొనక, అత్యుత్తమైన దానినే మనము కోరుకొనవలెను.

అందువలన నేను దృఢముగా చెప్పుటకు ప్రయత్నించు విషయమేమనగా ఇరువురు పురుషోత్తములు లాలాజీ మహారాజ్ మరియు బాబూజీ మహారాజ్‌ల మధ్య తేడా చూచుట సరియైనది కాదు అని. ఈ ఇద్దరి మధ్య తేడా లేదు మరియు మనద్వారా, మనకొరకు పనిచేస్తూ ఎల్లవేళలా మనకు సాంగత్యము కలుగజేయు మూర్తిమత్వము బాబూజీ మహారాజ్. ఆయనను లాలాజీ మహారాజ్ నుండి విడదీయుటకు వీలుకానిది. ఇది మనలను శరణాగతిలో ఒక ఆసక్తికరమైన పరిస్థితికి తీసుకు వెళ్తుంది. మనము భగవంతునికి శరణాగతి పొందుతున్నామని ప్రార్థిస్తాము. సరియైనదే, అందరూ అంటారు. నోటిమాటగా అంటాము. అనేక కారణములవలన శరణాగతిలో కొన్ని కష్టములు మనకు ఎదురౌతాయి. ఆ విషయము గురించి కొంత మాట్లాడెదను. ఆ దైవమునుండి సహాయము కోరుకున్నప్పుడు మధ్యలో గురువర్యులున్నప్పుడు, మనమెవరిని ప్రార్థించవలెను. దైవము మరియు గురువర్యులను వేరుగా చూచినచో అది తప్పిదమవుతుంది. వివేకానంద, లాలాజీ మహారాజ్, బాబూజీ మహారాజ్, ప్రతివ్యక్తి దానినే చెప్పియున్నారు,

వారిరువురిని వేరుగా చూడలేమని. మరియు """సాక్షాత్ గురు బ్రహ్మ" యని మనము తెలుసుకొనవలెను. ఇప్పుడు సమస్య బ్రహ్మ మరియు గురువులకు చెందియున్నది. ఇచ్చట గురువు అనగా ఎవరు, "కృష్ణంవందే జగద్గురుం' - కృష్ణపరమాత్మ మరియు పూజ్య బాబూజీ మహారాజ్‌ల మధ్య తేడా లేదను పూర్తి ఎరుక గలిగి ఈ నిర్దిష్ట వాక్యము పట్ల నాకు చాలా ఇష్టముండెడిది. కాని ఇది మనలను ఆశ్రేయణ విరోధత్వమునకు తీసుకెళ్తుంది. ఎవరిని కోరుకుంటున్నామన్నది మనందరి మనసులో ఉన్న పెద్ద క్లిష్టమైన సమస్య. ఎవరిని అర్ధిస్తాము - భగవంతుడినా లేక గురువర్యులనా. ఈ ద్వంద్వము మనలో అలాగే ఉండును. ఆశ్రేయణ విరోధత్వమనునది చాలా క్లిష్టతరమైన సిద్ధాంతము. మూలము మరియు వ్యక్తీకరణ విడదీయరాని ఒకటిగా ఉండునని మనము అర్ధము చేసుకొనవలెను. శివ మరియు శక్తి ఒకటే. దేవుని వ్యక్తీకరణయే గురువు. గురువు తన మూలములో బ్రహ్మగా ఉన్నాడు. వారిరువురు విడదీయబడలేరు. హిందూమతము మన కొసంగిన అతి గొప్ప సత్యమిది. వారు ఎప్పుడూ ఆది దంపతుల గురించి

మాట్లాడి యుండిరి. శివుడు మరియు పార్వతిని వేరుగా భావించుటకు మనము అనుమతించబడలేదు. వారు "అర్ధనారీశ్వరులై' యున్నారు. "శ్రీతత్వ' మరియు "నారాయణ'లను వేరుగా మనము భావించరాదు. ఎందుకనగా వారు "శ్రీమన్నారాయణ'గా ఉన్నారు. "నారాయణ' గురించియే మాట్లాడుతున్నట్లయితే అది పొరపాటు చేసినట్లగును. ఎందుకనగా "శ్రీ' అందులో కలుపబడలేదు. ఆ విధముగా అది దైవనిందయగును. "ఆశ్రేయణ విరోధత్వ'మనగా ఇదియే. ఎవరిని కోరుకుంటున్నాను? “తస్మైదేవః హవిష విదేమ” అని ఉపనిషత్ చెప్పును. ఏ దేవునికి నా ప్రార్ధన సమర్పించవలెను. ఒకే ఒక దేవుడున్నాడు. గురువే మనకు బదులు చెప్పు దేవుడు. మూలములో ఉన్న దేవుడే బ్రహ్మగా ఉన్నాడు. గురువుకు బ్రహ్మతో సంబంధముండును. ఆశ్రేయణ విరోధత్వమనగా ఇది.

తరువాత మనకు ఇంకొక సమస్య ఉన్నది. చాలామంది అనేక దేవుళ్ల గురించి మాట్లాడుతుంటారు. అందులకై

మనకు అనేక మార్గములు, అనేక సాధనములు ఉన్నవి. మనము నడువవలసిన మార్గమునెంచుకొని, అందులోనికి వచ్చి మనము అన్యమైన దాని గురించి ఆలోచిస్తాము. మన శ్రవణము వలన ఇలా జరుగును మనము వేరొక దానిని వింటాము, శ్రవణము జరుగుతుంది. దీనినే శ్రవణ విరోధత్వమంటారు. మనము వేరే దేవుళ్లు మరియు వేరే సాధనములగురించి ఆలోచింప నారంభిస్తాము. ఆ మేరకు మన శరణాగతి దెబ్బతింటుంది. మనము మంచి విషయములనే విని ఉండవచ్చును. కాని శ్రవణముపై ఆధారపడి మారవలసిన అవసరము లేదు అనునది తెలుసుకొనవలెను. ఎందువలనంటే మొదటిది అనుభవముపై ఆధారపడియున్నది మరియు రెండవది శ్రవణముపై ఆధారపడి యున్నది. ఇపుడు మనలను ఇది ఇంకొక విచిత్రమైన సిద్ధాంతము "అనుభవ విరోధత్వము'నకు తీసుకెళ్తుంది. ఇది శరణాగ?తి యొక్క చాలా విచిత్ర సమస్య. అందులో ఒక గురువర్యులను అంగీకరించి మనందరివలె ఆయన దీవెనలుకూడ అనుభవిస్తూ ఉంటారు. మనందరికీ ప్రాణాహుతి యొక్క

వ్యక్తిగత అనుభవము ఉన్నది. ఇతరులకు మనము అది సాధ్యపడునని తెలుపుటకొరకు ప్రాణాహుతి మనకు ఇవ్వబడుతున్నది. దానికి బదులుగా దానిని మన స్వంతము చేసుకొని అది మనము అనుభవించుటకొరకే గాని ఇతరులకొరకు కాదు అని భావిస్తే అది అనుభవ విరోధత్వమగును. ఇది సర్వ సాధారణముగా చేయబడు పొరపాటు. ఇతరులగురించి పట్టించుకొనకుండ వ్యక్తిగతముగ పరతత్వములో ఐక్యమగుట గురించి వేదాంతము చెప్పును. ఈ అభిప్రాయము పట్ల బుద్ధుడు అసమ్మతి తెలిపి, "ముక్తి లేక సాక్షాత్కారము యొక్క ద్వారములలోకి ప్రపంచములోని అందరూ ప్రవేశించువరకు నేను లోపలికి ప్రవేశించను. చివరి వాడు వెళ్లిన తరువాత నేను ప్రవేశిస్తాను" అని తీవ్రముగా సాంప్రదాయ ఆలోచనావిధానమునకు విరుద్ధముగ చెప్పియుండెను. సాంప్రదాయ ఆలోచన ప్రకారము మన భార్యాపిల్లల గురించి మనము పట్టించుకొనము. వాళ్లంతట వాళ్లు రావలసియున్నది. మేము పంచుకొనుటకు ఇష్టపడము అనెడి అభిప్రాయములుండెడివి. కాని మనము పంచుకొని, వారిని సమాధాన పరచుటకు

ప్రయత్నించవలెను. మనము పొందే సహాయము గురించి వారికి అర్థమగునట్లు చేసి వారిని కూడ పొందమని కోరవలెను.

చివరిగా ప్రాప్తి విరోధత్వమనునది ఉన్నది. ప్రాప్తి విరోధత్వమనగా మనము ఒకానొక స్థితికి చేరుకున్నాము. ఆపై గురువర్యుల సహాయము అవసరములేదు అని భావించి భ్రమ చెందుట. గురువర్యుల వద్ద సెలవు తీసుకొనుటకు ప్రయత్నిస్తాము. "ఆయన నన్ను ఈ స్థితికి తీసుకు వచ్చారు నేను ఇప్పుడు స్వతంత్రుణ్ణి." మనంతట మనము ఉంటామను సమస్య లేదు. మనము పరస్పరము ఒకరిపై ఒకరు ఆధారపడి ఉన్నాము. మనందరమూ ఒకటిగా ఉన్నాము మరియు అలా ఉండవలెనని భగవంతుడు మనలను తెలుసుకోవలసినదిగా కోరుతాడు. ప్రాప్తి విరోధత్వములో దానిని అధిగమించిన మన గురువర్యులయందు మనము చక్కని ఉదాహరణము గమనించెదము. దైవత్వపు ప్రతి ప్రవాహము ఆయనలో లయమైనాయి. ఆయన గురువర్యులుకూడ ఆయనలో లయమైనారు. అప్పుడు ఆయన్ను ప్రభువని పొగడుతూ ఆయన అభిప్రాయము అడిగినపుడు నాకు లభించినదంతా

నా గురువర్యుల మూలముగనే అని పలికారు. ఆయనకు అన్నీ ఇవ్వబడి ఆయన గురువర్యులే ఆయనలో పరిపూర్ణముగా లయమయినట్లు చెప్పినపుడు, ఆ స్థాయిలో కూడ ఆయన అణకువ కలిగియుండెను. నా గురువర్యులు నాయందు లయమైనారు, ఆయన ఎక్కడ ఉన్నారు? అని ఆయన చెప్పలేదు. ఈ విషయమై ఆలోచిస్తే, మిషన్ యొక్క సమస్యలు మనకు అర్థమవుతాయి. ప్రాప్తి విరోధత్వ సమస్య అది. నాకు ఆ ప్రాప్తి లభించినది, నా గురువర్యులు నాకిక అవసరము లేదు. ఆయన నాలో ఉన్నారు. నాలో లయమైనారు. ఇక్కడ ప్రాప్తి విరోధత్వమనునది ముఖ్య విషయము. శరణాగతి యొక్క కొన్ని సమస్యలు మీకు వివరించుటకు ప్రయత్నించానని మరియు పూజ్య లాలాజీ మహారాజ్ మరియు పూజ్య బాబూజీ మహారాజ్‌లను విడదీయరానివారుగా తెలిపానని నేను తలుస్తాను.

* * *

# <u>Determination</u>

**- Pujya Babuji Maharaj**

What I want is that all of you rise as sun of spirituality!

But how is it possible?
When you do not let the shadow of earth eclipse the sun

And when that is possible?
When you orbit in such a way as your movement be direct.

How to find this orbit?  How to move direct?
By keeping the destination in full view.

How to remember the destination?
By becoming one with it

And when can a person be one with that?
When you lose yourself.

And how to lose oneself?
By bearing no other thought in the heart than that

And how is that possible?
By practice

How practice is possible?
Through love and interest.

How love and interest can be engendered?
By remembering constantly.
And how constant remembrance be cultivated?
Through determination.

How determination is possible?

When we gird up our loins to sacrifice our pleasures and to shake off idleness.

## INSTITUTE OF SRI RAMCHANDRA CONSCIOUSNESS
## HYDERABAD, TELENGANA

## TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at "IMPERIENCE" training centre. Those who are interested may contact over telephone or log onto our website www.sriramchandra**.in** for registrations.

**IMPERENCE**
**Centre for reasearch and Training in**
**Pranahuti Aided Meditation**
5$^{th}$ Floor, Laxmi Paza, Entrenchment Road,

**There is every sense in living — not only in living but achieving the highest. The craving of the soul can be satisfied best, while one is living and existing. Nobody knows the shore. The beauty of the training of my Master is that spiritual life runs parallel to the life in the world, with ever increasing efficiency. Once you have decided to attach yourself with a system, where regulation of mind is the responsibility of the Master, please give a fair trial, and have your own experience after sometime. There cannot be any breakdown in spirituality, if faith and desire for the Ultimate is there. Physical or mental troubles do not tell upon spirituality. My Master unequivocally declares: `Spirituality is my responsibility, as practice is your responsibility'.**

**- Pujya Babuji Maharaj**